నుఁడు కాఁడని మూర్తిగారు గ్రహింతురుగాత. ఇది మా ప్రత్యుత్తరము. దీనివలన నొకజన్మమునందే యుత్తమజాతీయుని గుణకర్మస్వభావమునుబట్టి యధమజాతీయునిగా నిర్ణయింప వీలులేదనియు నిట్లే యధమజాతీయుఁడు గుణకర్మలనుబట్టి యుత్తమజాతీయుఁడు కానేరఁడనియుఁ బంచమ వేదమునుండియొక యితిహాసమునుఁజూపి యీవిషయమును నింతటితోఁ గట్టిపెట్టెదము. కనుఁ డానుశాసనికపర్వమునఁ బ్రథమాశ్వాసమున నింద్రమతంగసంవాదంబనునితిహాసము. అందుమనమూర్తిగారడిగినప్రశ్నమునే పూర్వమున ధర్మరాజు భీష్మాచార్యులను బ్రశ్నించియున్నవాఁడు.

కం॥ అనిఁబితామహుతోన। జ్జనపతి బ్రాహ్మణ్యమువలజాతులమూటన్
జనియించినవారికిదొర। కొనునో కాయతివిమలకర్మగుణయోగమునన్॥

ఈప్రశ్నకు మేమీయవలసినప్రత్యుత్తరమునే భీష్మాచార్యుం డొసంగియున్నవాఁడు. ఎట్లన?

తె॥గీ॥ బ్రాహ్మణత్వంబుగడుదుర్లభం, బనేక। జన్మములఁబొందితిరుగంగ సంభవించి
నపుడుగనుసది యున్నతమైన [illegible] వంబు, వినుమెఱిఁగించెదదాని కెఱఁగు,

వ॥ అది యింద్రమతంగస[illegible]బను [illegible]సం బాకర్ణించిన నెఱుంగనగుంగావున నక్కథ య[illegible]విప్రునికొడుకు మతంగుండనువాఁడు యజ్ఞార్థంబై [illegible]బోయిపోయి.

॥క మదమునఁబెలుచనయొకగా। [illegible]యుడిచెనడిచినవో
వ్వాదవితనతల్లిఁ [illegible]। నదిచ [illegible] ప్పుటయున్॥

వ॥ ఆగార్దభి తనకొడమం[illegible] ప్రచండస్వభావుండుగాకుండునె? యనినం బూర్వ[illegible]కర్మవిశేష[illegible]బునం దిర్యగ్జాతిభాషావిసుండగుట నవ్విప్రపుత్రుం డ[illegible] దూషణభావణంబుగాదు. నిరూపణాలాపంబై[illegible]డి. [illegible] మాలతనంబగలుగ నేర్చునని నిశ్చయించి యుగ్గ్రా[illegible]కొంబోయి,

క॥ తనకుం జండాలత వ। చ్చినకారణ మడిగి దానిచేతం గంద
ర్పుని చెయిది మంగలికి నిజ। జననికిం బొందగుట విని విషాదము నొందెన్॥

వ॥ తన పోయెడు పనికిం బోవక మరలి సదనంబునకుం జని జనకుని కత్తెఱం గెల్ల నెఱింగించి యతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందు జన్మించినవాఁడు చండాలుండగునను సందియంబేమి గార్దభిశాపజాతంగా నోపు నని యున్న మాపు పలికె. బ్రాహ్మణ్యంబు దపంబున సంపాదించెదంగాక యని పలికి, [illegible] వనంబునకుం బోయి

కం॥ పరమతపమాచరింపంగ। సురపతి వొడఁజూపి యడుగు సువ్రత నీకుం
వరమిచ్చెదననిన ధరా। మరత్వమిమ్మనిన నతఁడు మది మోద మొదవన్॥

చం॥ అనవుడు బ్రాహ్మణత్వము మహాత్మ లభింపగ నన్యజాతికిం
దు నెయ్యది యొండు వేయి విధిం దోఁచిన మేలని యోబలారి వాఁ
డనితర సాధ్యమైన తప మక్షీణంబుగఁ జేయుచుండెదన్
జనుము మహాత్మ! నీవనిన సన్నుతుండై యతఁ డేగ నేగినన్॥

వ॥ మతంగుం డేకపాదంబున నూఱేండ్లు తపంబు జేసిన నింద్రుండు గ్రమ్మఱవచ్చి

గీ॥ ఏను వలదని చెప్పిన మాన వేట్లు। పరమదుర్లభపద మాసపడి కరంబు
మేలి తపమాచరించితె చండాలుండు ద్విజత్వ దానన శించుచు నిది నీకుం దగదు విడువు

వ॥ విను మిత్తెఱంగు తపంబునకుం బదిమడుంగులు సేసి చండాలుండు శూద్రుండగు, నూఱుమడుంగు లనుష్ఠించి శూద్రుండు వైశ్యుండగు, వేయిమడుంగులాచరించి వైశ్యుండు క్షత్రియుండగు, (నప్పుణ్యాచరణంబునకు) పదివేలమడుంగులు నిర్వర్తించి క్షత్రియుండు దుర్బ్రాహ్మణుండగు, (నానియమంబునకు) లక్షమడుంగులు సల్పి శమదమసత్యాహింసల నమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు సదయంబులుగావించి దుర్బ్రాహ్మణుండు సద్బ్రాహ్మణుండగు, నిట్లు బ్రాహ్మణ్యం బలతులం బడయవచ్చునే ? పడసియు నది చెడకుండ నడుపశక్యంబగునే? యనేకజన్మంబుల నొకప్పుడు బ్రాహ్మణ జన్మంబు నొందియుం గొందఱు ధనవాంఛావిషయలౌల్యాదులం దదా

చారంబు దిగవిడచి చెడుదు రిట్టిమహాపదంబుఁ గోరి నిన్ను నీవ యేల వినాశంబునొందించుకొనియెద నీతపోనిష్ఠ సాలించి తగునది యొక్కవరంబు వేడుమనియె ననిన వాఁడూరకున్న నాఖండలుఁ డరిగె వెండియు

కం॥ అంగుష్ఠ మొకటిమోపిమ।తంగుఁడునూఱేండ్లు చేసెఁదపమునియతిపై
నంగముతోనస్థులంతో।సంగతముగఁదోఁపవెక్కసముగానరముల్॥

ఆ. వె. ఇట్లు సేసిశక్తియెల్లనుగడచన్న నతఁడు నేలవ్రాలెనతిరయమున
వచ్చియమరఁబట్టివాసవుఁడక్కట।నీకుఁజెప్పనయ్యనెమ్మి నేను॥

వ॥ క్షత్రియాదులచేతనుంబట్టువడని బ్రాహ్మణశార్దూలంబు తోడి మేలంబుదక్కుము. నీకునొక్క వరంబిచ్చెదఁ గయికొనుమని పలుకుటయు నతం డొడంబడినం బరమాదరంబున

గీ॥ చందదేవుఁడనఁబ్రశస్తిసహించిను।స్త్రీలుపూజనంబుసేయఁగామ
రూపధారివైనిరూపింపవిహగభావంబుగలిగిప్రమదవర్తినగుము॥"

కం॥ అనివరమిచ్చి మహేంద్రుఁడుసనియె"

అని భీష్మాచార్యుండు చెప్పినట్లు కలదు. దీనింబట్టి మనపూర్వచరిత్రములుగూడ నధమజాతీయులు గుణకర్మస్వభావమునుబట్టి యుత్తమజాతీయులుగారని ప్రఘోషించియున్నవని తెలియవచ్చినది. ఇఁక మూర్తిగారి

వాదదౌర్బల్యము

గొంచెము చూపించుచున్నవారము. చూడుఁడు, సుగుణమణులును సనాతనధర్మనిరతులును నన్వర్థాభిధేయులును గాకినాడపురవాసులును నగు బ్రహ్మశ్రీ గోవిందరాజు హరిశ్చంద్రరావుగారు "వర్ణావశ్యకత" యను గ్రంథరాజమును రచించి యందు మన యార్యసామాజికులనుగూర్చి "గుణమే వర్ణమునకుఁ గారణమనివాదించు ఆర్యసామాజికులుగూడ మీది యేవర్ణమనియడిగినప్పుడు తమ తలిదండ్రులవర్ణములనే తమకును జెప్పుకొనుటకుఁ గారణమేమి?" అను చిన్నిప్రశ్న నడిగియుండఁగా దానిని మనమూర్తిగారు ప్రశ్నార్ణవము 7వ

పుటలో [illegible] దిడికొ[illegible] ప్రత్యుత్త[illegible]ముచెప్పుట కేమియుఁ దోఁపక వి[illegible] [illegible]మింతవరకు [illegible]ణకర్మలనుబట్టిజాతివ్యవస్థగావింప వలెనని [illegible]దమంతయు [illegible] సత్యమయినవర్ణవ్యవస్థనే వ్రాసియున్న వారు. [illegible] "తమతల్లిదండ్రులవర్ణము తమకు [illegible] పివ్వనది వీరెచ్చటనైనఁ జూచినారా?" యని యెదురు[illegible] మనమూర్తిగారు తలిదండ్రులజాతి పుత్రుల[illegible]ంచినట్లు [illegible]లుచున్నది, ఇట్లనిన వెంటనే మీరు[illegible] ప్రశ్నాభిప్రాయముకాదు. ఇఁకేమన? "తల్లిదం[illegible]త్రిలయందున్న యెడ నప్పుడా తల్లిదండ్రిలవర్ణము ప్రు[illegible]" యభిప్రాయముందురా? అది యయుక్తము. [illegible]యుండును. వ్యాఘ్రముల కితరజంతువులుకలుగవు. [illegible]లములు జనింపవు. పిల్లుల కెలుకలుపుట్టుట చూ[illegible]హ్మణునకు నితరక్షత్రియాదులును క్షత్రియులకు [illegible]ను జన్మించనేరరు. ఆర్యసామాజికులైనను నుత్తమజాతివారలై[illegible]లైనను నభిలాషగల తక్కువజాతి వారికి జన్నిదములవేసి గుణకర్మలఁబట్టి యుత్తమజాతివారిని గావించితిమని మురియుదురేకాని యుత్తమజాతివారిపుత్రిలను గుణకర్మానుసారముగ నీచవర్ణములోనికి నెట్టినట్లు ప్రగల్భములు గొట్టఁజాలరు. ఇట్టిదుర్బలవాదమునకుఁ గడంగుటంబట్టియే మన మూర్తిప్రభృత్యార్యసామాజికసోదరులు తమప్రతివాదులకుఁ బ్రత్యుత్తరము లీయఁజాలక "శేషం కోపేనపూరయేత్" అను లోకోక్తి ననుసరించి తిట్లకు దిగియున్నవారు. సమాధానములీయ సామర్థ్యము కలవాఁ డెన్నటికైనఁ దిట్లకుదిగునా? దిగఁడు. అటులేని వర్ణావశ్యకతాగ్రంధకర్తలగు శ్రీ॥ గో॥ సత్యహరిశ్చంద్రరావుగారిని సంబోధించియుండిన

మూర్తిగారితిట్లు

వినుఁడు. (1) తెల్లకుక్క నల్లగను నల్లకుక్క తెల్లగను నగు నాయనుకథ నుదహరించిన గో. స. హరిశ్చంద్రరావుగారిని "అయ్యా

26 వ పుటయందు "గుణకర్మస్వభావమునుబట్టి బ్రాహ్మణక్షత్రియవైశ్య శూద్రులనునాలుగు తెగలవారినే "యీక్రిందివిధము వర్ణవ్యవస్థలు జేయవలసినది" అని వ్రాసియున్నారు. వారెవరందురా?

(1) బ్రాహ్మణ బ్రాహ్మణుడు (9) వైశ్య బ్రాహ్మణుడు
(2) బ్రాహ్మణ క్షత్రియుడు (10) వైశ్యక్షత్రియుడు
(3) బ్రాహ్మణ వైశ్యుడు (11) వైశ్య వైశ్యుడు
(4) బ్రాహ్మణ శూద్రుడు (12) వైశ్య శూద్రుడు
(5) క్షత్రియ బ్రాహ్మణుడు (13) శూద్ర బ్రాహ్మణుడు
(6) క్షత్రియ క్షత్రియుడు (14) శూద్ర క్షత్రియుడు
(7) క్షత్రియ వైశ్యుడు (15) శూద్ర వైశ్యుడు
(8) క్షత్రియ శూద్రుడు (16) శూద్ర శూద్రుడు

ఈనాలుగువర్ణములలోఁ జేరనివారు పంచములనఁబడుదురు-అనఁగా మద్యమాంసాది అభక్ష భక్షణముదుష్టకర్మములాచరించు వారు. వీరినే చండాలురనిద స్యులని వేదము చెప్పుచున్నది. లౌకికముగను బ్రాహ్మణుఁడని వ్యవహారముగలవాడు కృషి వ్యాపారాదుల నవలంబించిన యెడల ఈశ్వరవ్యవస్థయందు వైశ్యుఁడుగానుండును. ఈలాగుననే సర్వత్ర విభాగింపవలయును" అని వ్రాసినదానింబట్టిచూడ నొక బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులను నాలుగుజాతులవారే పదియాఱుభాగము లగుచున్నారు పై. నారాయణమూర్తిగా రెందులకో పైరీతిగాఁ బంచములను విభాగించియుండలేదు. వారిలోఁగూడగుణకర్మలనుబట్టి కొందఱు బ్రాహ్మణులు కొందఱు క్షత్రియులు కొందఱు వైశ్యులు కొందఱు శూద్రులు మఱికొందఱు పంచములు నుండవచ్చును. అపుడు వారివాదమునను సరించి పంచమబ్రాహ్మణులు పంచమక్షత్రియులు పంచమవైశ్యులు పంచమశూద్రులు పంచమపంచములు నను నైదుగురు తెగలవారు బయలుదేరవలసియున్నది. ఇంకను. పై నారాయణమూర్తిగారు పై వర్ణవిభాగములో నొకపొరపాటు పడియున్నారు. అదేమనెదరా? మనసంఘములో బ్రాహ్మణక్షత్రియవైశ

శూద్రులేకాక పంచములను మఱియొకజాతి యున్నట్లంగీకరించియున్నారు. వారి లక్షణములు మద్యమాంసాద్యభక్ష్యభక్షణ దుష్టకర్మాచరణము లని వారే సెలవిచ్చియున్నారు. ఈలక్షణములుగలవారు పై నాలుగుజాతులయందును గొందఱు కలరని మన మొప్పుకొనక తప్పదు. ఒప్పినప్పు డానాలుగు జాతులందు బ్రాహ్మణపంచముఁడు క్షత్రియపంచముఁడు వైశ్యపంచముఁడు శూద్రపంచముఁడు నను మఱినాలుగు తెగలవారు విడిరావలసియున్నారు. బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్రపంచములు గలిసి పైవిభాగమునుబట్టి యిరువదియైదు తెగలవారైనారు. ఎందులకోగాని మన వై. నారాయణమూర్తిగారు మనసంఘమునంగల (1) కమసాలులు (2) జంగములు (3) సాతానులు (4) ముతరాసులు (5) బోయలు (6) ఎఱుకలు (7) యానాదులు (8) కుమ్మరులు (9) చాకలులు (10) మంగలులు (11) సాలెలు (12) బెస్తలు (13) దర్జీలు మొదలగు నవాంతరజాతులవారు పెక్కురుండఁగా వారిని వదలియున్నారు. వీరిలోను గుణకర్మస్వభావములనుబట్టి (బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్ర) పంచములుండురనుటకు సందియము లేదు. వీరినట్లు విభాగింపఁగా నలువదియైదు తెగలవారగుచున్నారు. వీరును వెనుకటి యిరువదియైదు తెగలవారును జేరి యెనుబది తెగలవారైరి. ఇంకను వ్రాయలేక విరమించిన తెగ లెన్నియో కలవు. వారినందఱి నిట్లు విభాగించిన నిఁక నెన్ని తెగలయ్యెడినో మీ రూహింపఁగలరు ఒక్క మన హిందూసంఘమే యెన్నియో తెగలైనప్పుడు మహమ్మదీయక్రైస్తవపారసీకాదులను నిట్లే గుణకర్మస్వభావములంబట్టి విభాగించుచు రాఁగా వారును బెక్కుతెగలవారయ్యెదరుకదా ? అపుడు మహమ్మదీయబ్రాహ్మణుఁడు మహమ్మదీయక్షత్రియుఁడు మహమ్మదీయవైశ్యుఁడు మహమ్మదీయశూద్రుఁడు మహమ్మదీయపంచముఁడు నని వారు నైదు తెగలవారగుదురు. అం దవాంతరజాతులు షేక్ సయ్యద్ మొగల్ పటాణ్, అనువారిని మరలనిట్లే విభాగింపవలయును. అపుడు నిరువది తెగలవారగుదురు. ఇట్లే క్రైస్త

మీా కేసుక్కలనియడిగి దానికిఁ బ్రత్యుత్తరమువచ్చినతరువాత మనముబదులు చెప్పవలయును గదా. (2) అవైదికుల కెట్లు తెలియును ? (3) ఇప్పు డనేక బ్రాహ్మణులు దుష్టులు. వారిని నమ్మరాదు. అనియనుచున్నారు. ఇదిసిద్ధాంతమనుకొని మనమును హరిశ్చంద్రరావుగారిని దుష్టులని చెప్పఁ గూడునా ? (4) వారికిఁ దెలివియున్న దా? (5)యస్య నాస్తి స్వయంప్రజ్ఞా శాస్త్రంతస్యకరోతికిం" అనుట రావుగారియందు సార్థకమయ్యెనుగదా. (6) వీరి యజ్ఞానము మనకుఁ జూపిరికదా.)7) తా మత్యంతచంచలాత్ములుగాన నిట్లు శంకించియుందురా ? (8) హింసాకర్మమును నీశ్వరదత్తమగు పవిత్రమైన వేదవాణి విధించుననుట పిశాచత్వమా ? ఇట్టివారికి బుద్ధికలదా ? (9) ఇట్టివెఱ్ఱివెంకయ్యగారు వర్ణము గుణకర్మస్వభావముకాదనియు, నార్యులు వైదికులు కారనియు, వ్రాయుట యుచితమే యగునుగదా ? (10) ముఖమందుఁబుట్టినవారు బ్రాహ్మణులుగానుండవచ్చును. హరిశ్చంద్రరావుగారు యోనియందుఁబుట్టిరికాన బ్రాహ్మణులుకారుకదా ? అనఁగాఁ దాము వర్ణ బాహ్యులని ప్రకటించినారుగదా. (11) ఆర్యమతము వైదికమతము లజ్జలేక యెట్లు చెప్పిరి? (12) తమ యనార్యత్వము స్థిరపరచుకొందురా ? (13) ఇది బుద్ధిజాడ్యము. (14) ఈవాక్యములు వేదములం దార్యధర్మములున్న వనియు, నార్యమతము వేదమతమనియు నెఱుంగని కుక్కమొఱుగులనుట కేమైన సందియముకలదా ? (15) వైదికాంధ్రగ్రంథమాలను బఠించినచో నీశునకత్వము తొలఁగును గదా ? ” అని యీారీతిగా వారి చిత్తమువచ్చినట్లెల్ల దూషించియున్నవారు. తిట్లకు సమాధానము తిట్లెయగును గాన నాకార్యము వివేకిలోకమునకు విషాదమును గలిగించునదియనియు సద్విమర్శకలక్షణము కాదనియు నెంచి యాపనియెడ నుదాసీనతనుబూనితిమి.

ఈవిధముగాఁ దమవాదమున కెదురైన పండితమండలినెల్ల బందుబూతులఁ బలుభంగులఁ బడఁదిట్టుచు శ్రుతిస్మృత్యాది ప్రమాణవి

రుద్ధమగు నూత్న వర్ణ వ్యవస్థనుస్థాపించి "(1)హిందూసంఘమున విద్యాధికులై జ్ఞానమునార్జించియున్న స్త్రీపురుషుల నందఱిని, బ్రాహ్మణుల పేరుతో నొక తెగగాను (2) భుజబలముగలిగి శౌర్యవంతులై యున్న స్త్రీపురుషుల నందఱిని క్షత్రియులను నామముతో నింకొక తెగగాను (3) కృషి వాణిజ్య గోసంరక్షకత్వములతో ధనము నార్జించి కుబేరులైనవారికి వైశ్యులనునామముతో మఱియొక తెగగాను (4) విద్యావిహీనులై స్వోదరపోషణయందసమర్థులైయున్నవారిని శూద్రులను నామముతో వేఱొక తెగగాను నెలకొల్పినయెడ నేగుణకర్మలుగల వారిలోని నాగుణకర్మలుగలవారితో సంబంధముగలిగించిన వారివారికి బరస్పరప్రీతి యభివృద్ధిఁజెంది యున్నతినిఁబొందుదురని తలంచి వర్ణములు గుణకర్మలనుబట్టి విభాగింపఁదగినవికాని జన్మతోడ వచ్చునవికావు. కావున జాతి కల్పితము." అని వ్రాయసాహసించిరి. కానిమన యార్యసామాజికుల

పక్షపాతము

పక్షపాతమువలె వారిని బాధింపక విడుచునట్లు తోఁచదు. ఏలయందురా ? వీరుకోరునది హిందూదేశక్షేమమా ? కేవల హిందూసంఘక్షేమమా ? హిందూదేశక్షేమమయినచో నీదేశమునందు హిందూ మహమ్మదీయ క్రైస్తవ పారసీకులను ప్రసిద్ధులగు తెగలవారు గలరు. ఇన్ని తెగలలోను విద్యాజ్ఞానసమృద్ధులును శౌర్యధైర్యసాహససంపన్నులును కృషివాణిజ్యగోసంరక్షకులును గష్టజీవులును గలరు. కానమనసోదరులు చెప్పెడి, వర్ణవిభాగము వారియందును గావింపవలయునుగదా ? అట్లు కావింతురా ? కావింతురేని యున్న కర్మ ముండఁగామీఁదినుండి యుపాకర్మ మొకటి వచ్చినట్లు సంఘసంస్కర్తలలోఁ గొందఱుఁ (బ్రహ్మాదివ్యజ్ఞానసామాజికులు) హిందూ సంఘములోఁగల బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులను జాతివిభాగమే సంఘమును బలహీనముజేసి నశింపఁజేయుచున్నదని మొఱలిడుచుండఁగా శ్రీ వై. నారాయణమూర్తిగారు "ఈశ్వరరహస్యసారము"

పాశకులయందును భావించుకొనవలసియున్నది. ఇట్లు చేయక తప్పదు. చేయనిచో మనదేశములకుఁ గీడు తొలఁగింపనేరదు, వారిగుణకర్మస్వభావవర్ణవ్యవస్థావాదము నిలువనేరదు, ఆర్యసమాజికధర్మము నిలువఁజాలదు, పక్షపాతము పక్షవాతమువలె వీరిని వదలిపోదు, వదలకున్న వదలకుండుఁగాక! వారివర్ణవ్యవస్థను సమ్మతించినయెడఁ బ్రపంచమునకు మహాదనర్థకము

సంభవించునని తోఁచుచున్నది. ఆయనర్థకము వీరీవాదమును విసర్జించునంతవరకుఁ బోలఁగునదికాదు. అదెట్లన? కొలఁదిగానున్న వర్ణము లనేకములుగా విభజింపవలసివచ్చుననెడి యరిష్టము నిదివరకు జూపియున్నారము. జాతులనేకములుగా విభాగములైనకొలఁది నైకమత్యము క్షీణించునని మేము వేఱుగఁ జెప్పనవసరములేదు. ఇట్లనిన బ్రాహ్మణాది జాతిచతుష్టయమును మే మంగీకరించుటలేదని తలంతురేమో? అట్లుతలంపవలదు. చాతుర్వర్ణ్యవిభాగావశ్యకతను బ్రతివాదులును మేమును నంగీకరించియున్నాము. కాన నట్లు తలంపవలదనివిన్నవించితిమి. ఆర్యసామాజికవాదమువలనఁ దండ్రి బ్రాహ్మణుఁడును గొడుకులలో నొకఁడు క్షత్రియుఁడును నింకొకఁడు శూద్రుఁడును వేఱొకఁడు చండాలుఁడును మఱియొకఁడు వైశ్యుఁడు నైవా రొకరితో నొకరు భుజించుటకు వీలులేక "నాకంటె నీవుతక్కువజాతివాఁడవు. నీకంటె నేనెక్కువజాతివాఁడను" అని తండ్రికొడుకులలోఁ బరస్పరము వివాదములు ప్రబలి తలలు పగులఁగొట్టికొని చచ్చుటయో! లేకున్న విడిపోవుటయో తటస్థింపక తప్పదు. ఇట్లే ప్రతిజాతియందు ననేల? ప్రతికుటుంబమునందునుగూడ గలహము లు ప్రబలి యచిరకాలములో పలనే హిందూదేశములోని జనసంఘమంతయు ధ్వంసమగుననుట కేమైననసంశయమున్నదా? లేదు. లేదు. మఱిమాటకని లేదు. పోనిండు. వర్ణవిభేదము లెన్నియుండినను వారందఱును గలిసి యన్యోన్యభోజనప్రీతిభోజనసంబంధబాంధవ్యంబులు గలిగియుండవచ్చునని యార్యసామాజికులు చెప్పలేదాయందురా? చెప్పలేదు. చెప్పకపోవుటయే,

కాదు. అవి కూడవనికూడ విధించియున్నారు. విధించుటయేకాదు అట్టివారిని బూతులఁ బెట్టియున్నారు. చూఁడుడు, సత్యార్థప్రకాశము 376 వ పుటను, శ్రీదయానందసరస్వతీస్వామియే యిట్లు ప్రశ్న వేసికొనుచున్నాఁడు. "మనుష్యమాత్రునిచే వండబడినదానిని దినుటచే నేమిదోషము ? బ్రాహ్మణునిది మొదలు చండాలునిదివఱకు శరీరములంతయు నెముకలు మాంసము తోలు వీనితోఁ జేయఁబడినవే. బ్రాహ్మణునిశరీరమందలి రక్తమువంటిదే చండాలుఁడు మొదలగువారిదియు కాఁబట్టి మనుష్యమాత్రునిచే వండబడినదానిని దినుటయందేమిదోషము ?" ఇట్లు ప్రశ్న వేసికొని దానికి ప్రత్యుత్తరముగా స్వామివారే "దోషమున్నది. ఏలయనఁగా నుత్తమపదార్థములను దిని త్రాగుటచే బ్రాహ్మణీబ్రాహ్మణుల శరీరమందు దుర్గంధాదిదోషరహితమగు రజవీర్యము లుత్పన్నములగునట్లు చండాలరశరీరమందు గాదు. చండాలులశరీరము దుర్గంధపు పరమాణువులచే నిండియుండును. బ్రాహ్మణాదివర్ణము లట్లుండవు. కాఁబట్టి బ్రాహ్మణాది ఉత్తమవర్ణములవారిచేతఁ దినవలసినదేకాని చాండాల దినుచులు మాలలు మొదలగువారిచేఁ దినఁగూడదు" అని కంఠోక్తిగాఁ జెప్పి యీవిషయము మఱింత బలపఱచుటకై స్వామిపయి రెండుదృష్టాంతములను జూపియున్నవారు. అవేవన (1) "తల్లి అత్త నదినె కూతురు కోడలు వీరి మాంసపుశరీరమువలెనే మీస్త్రీశరీరము ఉన్నది. మరి మాతమొదలగుస్త్రీలతో స్వస్త్రీతోవలె సంభోగించరని మిమ్మెవ్వరేని అడిగిన మీరు సంకోచపడి యూరకుండవలసివచ్చునుగదా. (2) చేతితోను నోటితోను ఉత్తమాన్నమునువలెదుర్గంధమును (అమేధ్యమని వారిభావము) దినఁగలుగుదురు ? మరేల మలాదులను దినరని యడిగిన బాగుండునా ?" యని ప్రశ్నించియున్నారు.

దీనింబట్టి యుత్తమజాతులవారు మద్యపాన మాంసాహారములొనర్చెడి నీచజాతులవారిచేతను నీచజాతులవారిచేతను వంటకముఁ జేయించరాదు భుజింపరాదని స్పష్టమగుచున్నది. (దయానందసరస్వ

వర్ణ వ్యవస్థ.

తీస్వాములు మద్యమాంసములసేవించువారు చండాలురు నీచులని వ్రాసినవాక్యములను మద్యపానమాంసాహారమునొనర్చెడి మా క్షత్రియశూద్రజాతిసోదరులు జ్ఞప్తియందుంచుకొందురుగాక!) ఈవాక్యములు మనసంఘమునందుఁ గలహములనుబెంచి యనర్థముగలిగించవా? కలిగించితీరును. దీనిబట్టి నేను మిదివఱకుఁ జెప్పినట్లు మన యార్యసామాజికసోదరులు దయచే గుణకర్మస్వభావములనుబట్టి విభాగింపఁబడిన వర్ణముల వారు పరస్పరసంబంధముగలిగియుండుటకు నంగీకరింపరని స్పష్టమగుచున్నది. ఇఁక మేము వారివాదము మహాదనర్థదాయకమనిచెప్పుటలో దోష మేమియు లేదుకదా? లేదు. ఇఁక మన పూర్వపుమహాత్ములచే వ్యవస్థఁజేయఁబడి యిప్పటివఱకు నవిచ్ఛిన్నముగ ద్వేషమే యెఱుంగక రెండు మూడు చిన్న సంఘములు (జంగములు కమసాలులు సాతానులు) తప్పఁ దక్కినవారందఱును పొందుచున్న

మహోపకారము

కొంచెము స్మరించుకొందము. అదేమన? మనసంఘమునంగల నాలుగుజాతులలో మొదటిదగు బ్రాహ్మణవర్ణముయొక్క జననము నాశరహితమైన ధర్మావతారముగా నున్నది. ధర్మమునుఁ బ్రకాశింపఁజేయుట కుద్భవించినది. ఈయర్థమును మనువు ప్రథమాధ్యాయము 98వ శ్లోకమునఁ జెప్పియున్నాఁడు. "ఉత్పత్తిరేవవిప్రస్య మూర్తిర్ధర్మస్య శాశ్వతీ, సహి ధర్మార్థముత్పన్నో బ్రహ్మభూయాయ కల్పతే" అనిచెప్పి తరువాత బ్రాహ్మణాధిక్యతకుం గారణము మనువే 93 వ శ్లోకమున నిట్లు నుడివియున్నాఁడు. "ఉత్తమాంగోద్భవాజ్జ్యైష్ఠ్యాద్ బ్రహ్మణశ్చైవ ధారణాత్, సర్వస్యైవాస్యసర్గస్య ధర్మతో బ్రాహ్మణః ప్రభుః" అనఁగా నాబ్రహ్మయొక్క ముఖమునుండి తొలుత జనించుటవలనను వేదములు ధరించుటవలనను, నీసర్వసృష్టికి ధర్మమువలన బ్రాహ్మణుఁడు ప్రభువగుచున్నాఁడు

ఇట్లు ప్రభుత్వము వహించిన బ్రాహ్మణుఁడు లోకమునకుఁ జేయవలసిన యుపకారముంగూర్చి మనువు 88 వ శ్లోకమున నీరీతిని బలు

పలుకుచున్నాఁడు. "అధ్యాపనంచాధ్యయనం యజనం యాజనం తథా దానం ప్రతిగ్రహంచైవ బ్రాహ్మణానా మకల్పయత్" అనఁగా బ్రాహ్మణుఁడు తాను సకలవిద్యల ననవద్యముగా నేర్చి యవ్వానిని క్షత్రియవైశ్యశూద్రులకుఁ దద్ధర్మానుసారముగా నేర్పుట తాను సర్వకర్తల నాచరించి యితరజాతులచే వారివారి జాతివిహితకర్మముల నాచరింపించుట తాను ధర్మమార్గమున ద్రవ్యమునార్జించి దానిని మిగిలినవారి కుచితరీతి నొసంగుటయు బ్రాహ్మణవిధులని యర్థము. ఇద్దానివలన బ్రాహ్మణజాతికృత లోకోపకారము తేటతెల్లమైనది. క్షత్రియుఁడు నొనరింపవలసిన యుపకారముం గూర్చి మనువు 89 వ శ్లోకమున నిట్లు నుడువుచున్నాఁడు. "ప్రజానాంరక్షణం దాన మిజ్యాధ్యయనమేవచ, విషయే ష్వప్రసక్తిశ్చ క్షత్రియస్యసమాసతః" అనఁగా బ్రజాపరిపాలనము దానము సత్కర్మాచరణము వేదశాస్త్రాధ్యయనము విషయములం దప్రసక్తియు క్షత్రియున కుండవలెనని యర్థము దీనివలన క్షత్రియజాతి లోకమునకుఁ జేయవలసిన యుపకార మెల్లరకుఁ దెల్లమైనదికదా. ఇంతియగాక యీక్షత్రియుం డెందులకు సృజింపఁబడినాఁడను ప్రశ్న వేసికొని యందులకు సమాధానముగా "స్వే స్వే ధర్మే నివిష్టానాం సర్వేషామనుపూర్వశః, వర్ణానా మాశ్రమాణాంచ రాజాసృష్టోభిరక్షితా" అను 7 వ అధ్యాయము 35 వ శ్లోకమును వ్రాసియున్నాఁడు. క్రమముగా స్వధర్మానుష్ఠాన మనుష్ఠించుచున్న బ్రాహ్మణాదివర్ణములకును బ్రహ్మచర్యాద్యాశ్రమములకును రాజు రక్షకుఁడుగా బ్రహ్మదేవునిచే సృజింపఁబడినాఁడు. ఇందువలన క్షత్రియుఁ డొనర్పవలసిన యుపకారము బాగుగా బోధపడినదికదా. ఇఁక మనువు ప్రథమాధ్యాయము 90 వ శ్లోకమునందు వైశ్యుఁడు లోకమునకుఁ జేయవలసిన యుపకారముంగూర్చి యిట్లుముచ్చటించుచున్నాఁడు. "పశూనాం రక్షణం దాన మిజ్యాధ్యయనమేవచ, వణిక్పథం కుసీదంచ వైశ్యస్య కృషిమేవచ అనఁగా వైశ్యునకుఁ బశుపాలనము దానము యజ్ఞము వేదాధ్యయనము వ్యాపారము కుసీదము (వడ్డి తీయుట) సేద్యముచేయుట

కపుడెయపవర్గ మొసఁగు నయ్యభవుఁ, డచట
భస్మరతులైన ద్విజులకు భక్తతతికి
తనయధాశక్తిధనమిచ్చు ధన్యమతికి
బ్రహ్మహత్యాదిపాపముల్ భస్మమౌను॥ 231

ఉ॥ తూలము వహ్నిఁ గాలుగతి దోషము లగ్గిఁజూచునంతటన్
గాలును, శైవయోగికి సుఖంబుగ సన్న మొసంగ నచ్చటన్
దూలును బంధ మెంతయును దుస్తరమైనను, బ్రాహ్మణాను ల
చ్చోఁ బలిఁ జేయుపుణ్యములు సూక్ష్మములైన మహాఘనంబులౌ॥

తే॥ అట్టిచోటాట నచ్చట నధికతపము
సేయుమునులకు సత్కృపాసింధుఁడైన
హరుఁడు పరశక్తిఁగూడి ప్రత్యక్షమయ్యె
అంత సంసారభేషజు నభవుఁ జూచి॥ 232

ఉ॥ మానులు దండవన్నతులు మానక చేసి నుతింప శంభుఁడున్
మానిసమూహమధ్యమున మన్నన నిల్చి "వినుముక్తిసాధనం
బేనువచించెదన్ వినుఁ డభీష్టఫలంబులుగల్గుమీకు నో
మానివరేణ్యులార! యనుమానములే" దని పల్కె నెంతయున్॥

సీ॥ సలలితవరముక్తిసాధనం బెట్లన్న
వర్ణాశ్రమాచారనిర్ణయంబు
చెడకున్న సన్ముక్తిసిద్ధించు, నది దప్ప
నరకంబెయగుట నేమఱక తెలిసి
తనజాతివిహితమౌధర్మంబు నడపిన
విప్రకులంబున వే జనించి
జాతకర్మాదిసంస్కారసంస్కృతుఁడౌచు
నుపనీతుఁడై గురునొద్ద విద్య
లధిగమించి గృహస్థుఁడై యజ్ఞదాన
ఘోరతపములఁ గామిరై భూరినియతిఁ

జేసి పాపంబులను బాసి చిత్తశుద్ధి
గలిగి విజ్ఞానకాంక్షచేఁ గామ్యముడిగి|| 234

(స్వర్గప్రముఖము లెల్లన్
దుర్గతులని మనమునందుఁ దోఁచుడు జితష)
ద్వర్గుండగుచు విరక్తిని
నిర్గతుఁడై గృహమువలన నిరహంకృతియై|| 235

తే|| చిత్తపాకానుగుణమునఁ జని ముక్తి
నభిలషించి శివాజ్ఞ సన్యాసియగుచు
నటఁ గుటీచబహూదకహంసవృత్తు
లరసి క్రమముగఁ గైకొని యంతమీఁద|| 236

క|| పరమశివానుగ్రహాత
త్పరత ముముక్షుత్వ మొంది పరహంసగతిఁ
దొరయుఁ, గుటీచకముఖ్యులు
పరహంసతనొందఁగలరు ప్రాజ్ఞతకలిమిన్|| 237

ఉ|| ఇట్టికుటీచకాదులకు నెల్లఁ (దితిక్షయు శాంతిదాంతులున్)
గట్టిగ శౌచముం దప మకామత సత్య మహింసయున్ శివున్
నెట్టన లింగమందు నతినిష్ఠను బూజనమొప్పఁ జేయుటల్
పట్టుగ భస్మపుండ్రములు భస్మవిలేపన (ముండఁగాఁదగున్)|| 238

క|| పరగురుసేవారతియును
పరమశ్రవణాది యోగభావము లెల్లన్
సరియె కుటీచాదులకును
పరహంసున కివి విశేషపద్ధతు లెందున్|| 239

తే|| పూర్వపుణ్యబలంబున శర్వుకరుణ
భిక్షుకుం డొందు బ్రహ్మాత్మవిషయమైన
అమలవేదాంతవిజ్ఞాన మాశుగతిని
దాన మోక్షంబుసిద్ధించు మానులార!|| 240

క॥ జ్ఞానము లేకను మోక్షము। మానవులకు లేదు లేదు మానకమీరల్
జ్ఞానమెదఁగల్గిముక్తి। శ్రీనిధిగనుఁడేనుమీకుఁజెప్పినరీతిన్॥ 241

సీ॥ అనియిట్లుశివుఁ డాగమాంత్యైకసంవేద్యుఁ
డంతర్హితుండయ్యె ననఘులార!
మీరు శివప్రసాదారూఢవిజ్ఞాను
లయి ముక్తి వేగంబె యందుఁడింక
దక్షిణకైలాసధరము మహత్తర
మఖిలవాంఛాసిద్ధి యందుఁగల్గు
ఆపర్వతముఁజూడ కమృతాప్తిఁగోరిన
లేదుమే, లీమాట వేదవిదిత
మజహరీంద్రాదిసురలకు నధికుఁ డభవుఁ
డనియెఱుఁగక కోటిజన్మాంతరముల
కైన మోక్షంబు లేదు, వర్ణాశ్రమాది
ధర్మశూన్యులకబ్బునే తగ విముక్తి॥

క॥ ప్రత్యగ్బ్రహ్మైక్యస్మృతి
నిత్యంబుగ లేక మోక్షనిధి లేదని రా
నిత్యులు విధిహరిహరులును
శ్రుత్యుక్తులుచూచిమునులు సురలు నిరూఢిన్॥

చ॥ పలుకులు వేయునేల భవబంధవిముక్తికి సాధనంబు ని
స్తులమగు వేదమేయగు నదోషము తజ్జనిశోరు వేదనం
బిలఁగల నన్యమార్గముల నెన్నికగల్గిన వేదనంబునన్
గలయిక వేదమార్గుచికారణమాను గ్రమక్రమంబుగన్"॥ 244

—• మార్గప్రామాణ్యము. •—

క। అనిమఱియు సూతుఁ డిట్లను
"మునులార! సమస్తసమయను లకుఁ బ్రమాణం

బన సుమతి వినాకుఁ జెప్పెద
వినుఁడీ శ్రద్ధానురక్తి విశదాత్ములరై॥ 245

సీ॥ వేద వేదాంగోపవేదంబులును ధర్మ
శాస్త్రంబు భారతసంహితయును
కామికాదికములు కాపాలలాకుళ
ములు వానిలో భేదములును బాహు
పతమును భైరవప్రముఖాగమంబులు
వీని శతసహస్ర భేదములును
బ్రహ్మవిష్ణ్వాగమప్రకటబుద్ధార్హాగ
మాదులు లోకాయతాదికములు
రంజితానేక భేద శాస్త్రాంతరములు
సాంఖ్యమీమాంసయోగశాస్త్రములు తర్క
శాస్త్రమాదిగ సర్వంబు సంగ్రహముగ
చెప్పఁబడె సర్వవిదుఁడైన శివునిచేత॥ 246

అట్టి పరమేశ్వర ప్రసాదాప్తివలన
బహ్మవిష్ణ్వాదిసురలును రాక్షసులును
క్షయక్షవిద్యాధరశ్రేష్ఠ మునులు
ష్యులును మర్త్యులును యథాశక్తికలిమి॥ 247

వ॥ విస్తారంబుగా సంగ్రహంబుగా (స్వస్వనామంబుల నయ్యాశ్వరోక్తమతంబుల నేపరివర్తనంబొనర్చి) యధికారభేదంబుచే గ్రాహ్యంబులగునని ప్రకటించిరి, బుద్ధిమంతులు వృథాతర్కంబులచే నీమార్గంబులఁ దిరస్కరింపందగదు, సకలనదులకు సముద్రుండు ప్రాప్యుండైన తెఱంగున సకలమార్గంబులకు మహేశ్వరుండే గమ్యుండగు నిజ్జనంబుచే మహేశ్వరుం డేయేమార్గంబులచే నుపాసితుండగుఁ దత్తన్మార్గానుగుణ్యంబుగాఁ బ్రసన్నుండగు, దత్ప్రసాదంబునఁ గ్రమంబుగా నంతకంత కతిశయమార్గంబుల నధిగమించు, నద్దేవుండును నయ్యేమార్గంబు

లయందుండి ప్రసాదంబుసేయుఁ దత్ప్రసాదంబున సోపానక్రమంబుగాఁ గొంతకాలంబునకు వేదమార్గంబుఁ బ్రాపించు, నది సాక్షాన్ముక్తికారణంబగు, నందు గర్మభాగస్థుండై శివుండు జ్ఞానశ్రద్ధాప్రదుండగు, జ్ఞానభాగస్థితుండై శివుండు జ్ఞానమార్గంబున మోక్షంబొసంగు. 248

గీ॥ ఏకరూపంబె యగు మోక్ష మెంచిచూడ
మఱియుఁ దత్త్ద్విషయయగు మతియు నేక
రూపయగుఁగాని తా బహురూపగాదు
భేదమతముల నైక్యంబు లేదు జగతి ॥ 249

తే॥ నిర్విశేషాద్వయాత్మైకనిత్యపదము
గాఁగ వేదాంతఫణితి శంకరునిబల్కు
నన్యమతములు భేదంబులను వచించు
నట్లుగావున వేదజ యగును విద్య ॥ 250

సీ॥ అట్లొట నన్యమతాంతరజనితయౌ
బుద్ధి యవిద్యయై పొసఁగుచుండు
నదియుఁ బ్రమాణమై యలరు మోక్షేతర
ములకుఁ గ్రమంబుగా ముక్తిగలుగు
వేదాంతమార్గస్థుఁడై దేవదేవుండు
వేగంబ సన్ముక్తివిభవమొసఁగు
నన్యమార్గస్థుఁడై యభవుండు క్రమముగా
ఘనమోక్షమిచ్చునంచనియె వేద
మటులుగావున వేదాశ్రితైకనిష్ఠుఁ
డన్యమార్గంబుఁ జెందు టర్హంబుగాదు
వేదమార్గస్థులకు నెందు వెదకిచూడ
దుర్లభము లేదు భుక్తిముక్తులును గలుగు. 251

వ॥ మఱియు వేదేతరమతంబు లధికారిభేదంబుచేతఁ బ్రమాణంబులగు, నిమతంబు లీశ్వరస్వరూపంబునందును బంధహేతువునందును జగ

త్కారణంబునందును, ముక్తియందును జ్ఞానాదులందును వేదాంత మార్గంబునకు విరుద్ధంబుగాఁ బలుకు, నవియు మహామోహావృతా త్ములయిన మందమతులకు వాంఛామాత్రానుగుణ్యంబుగాఁ బ్రవ ర్తించుఁగాని యథార్థం బెఱిఁగింపలేవు, గృహస్థుండు తృణంబు చూపి స్వేచ్ఛందిరుగు ధేనువు నిలుపుచందంబున నయ్యీశ్వరుండు ను నజ్ఞులగుమానవులకు స్వేచ్ఛానుగుణంబులగు నీమార్గంబుల, జూపించి యామీఁదఁ బాకానుగుణంబుగా నుత్తమజ్ఞానంబొసంగు నట్లగుట నివ్విధంబుగా శివునిచేతం బలుకంబడిన యీమతంబులన్ని యును బ్రమాణంబులేకాని యప్రమాణంబులు కావదియెట్లనిన॥

చ॥ నిరుపమసత్కృపారతియు నిర్మలమూర్తియు సర్వవేదియుఁ
పరుఁడును దేవదేవుఁడగు భర్గుఁ డసత్యముఁబల్కనేర్చునే
యరయఁగ, నట్టులౌటఁ బరమార్థనిధానము వేద మొక్కటే
వరమగు సన్నుతావళికి వారక తా బహుసాధనాఢ్యమౌ॥ 253

చ॥ అరయ శివోదితంబులయినట్టిమతంబులు సత్ప్రమాణముల్
పరఁగఁగ మీకు నేఁ దెలియఁబల్కితి, మీర లెఱింగి వేదమం
దురుగతి శ్రద్ధనిల్పి నిగమోక్తివిధానము దప్పకుండఁగా
వరమతిఁజేయ ముక్తిరమ వారక మిమ్ములఁజేరు నెంతయుఁ॥ 254

శంకరప్రసాదము.

తే॥ ఇంకమీఁదఁ బ్రసాదంబు నేర్పరింతు
నెసఁగఁగఁ యత్ప్రకారంబు నెఱిఁగినంత
శివు (ని పైన) ప్రసాదంబు (సిద్ధమగునో)
మహితవిజ్ఞాననిధులార! మానులార! 255

ఉ॥ మున్ను సనత్కుమారమునిముఖ్యుఁడు సత్యపరుండు చాల వే
డ్కన్నలినాసనుంగని "సుఖాస్పదమైన ప్రసాదవైభవా
భ్యున్నతిఁ దెల్పవే" యన విభుండు విధాతయు మానివర్యుకో
డ న్నలినాక్షుఁజేరి సుదృఢంబుగఁ బ్రశ్న మొనర్చె నీక్రియఁ॥ 256

చ॥ అదివినివిష్ణుదేవుఁడు నుమాధిపుఁ జూడఁగ వెండికొండకుఁ
బదపడియేగి యాశివుని పద్యుగళింగని దఁడవన్నతుల్
ముదమునఁ జేసి రుద్రమునఁ బూని నుతించి మహేశ్వరేశ్వరుఁ
గదిసియొనర్చె నీపరమకారణమై తగుప్రశ్న మెంతయుఁ॥ 257

ఉ॥ సర్వఫలప్రదాతయును సర్వవిభుండును సర్వవేదియుఁ
సర్వగుఁడైనసాంబుఁడు ప్రసన్నముఖుండయి విష్ణుఁజూచి యీ
సర్వముఁ దెల్పఁగా వినియె శంభుసముండు సనత్కుమారుఁ డా
సర్వగురుండు వ్యాసునకు సన్మతిఁ దెల్పెను, నామహాత్ముఁడుఁ॥ 258

నాకుఁ దెల్పెను, నేనును మీకునిపుడు
కరుణఁ దెల్పెదఁ బ్రాసాదగౌరవంబు
భాగ్యవంతులుమీరలు భక్తులగుట
శ్రద్ధచేతను వినుఁడు సంశయము మాని। 259

సీ॥ నిత్యకర్మాదిక నిఖిలసత్క్రియలచే
పాపనాశంబౌను, బాపనాశ
మునఁ జిత్తశుద్ధియౌఁ, దనచిత్తశుద్ధిచే
రుద్రప్రసాదైకరూఢియగును
రుద్రప్రసాదైకరూఢిచే సంసార
దోషదర్శనమౌను, దోషదృష్టి
వలన విరక్తియౌ, లలి దానిచేఁ గ్రియా
త్యాగంబువాటిల్లుఁ దథ్యముగను
జలజభవుని ప్రసాదంబువలన శాంతి
దాంతులొందు, హరిప్రసాదంబుకలిమి
(సత్వరముగ) ముముక్షుత సంభవించు
శ్రద్ధ మతిఁ గల్గివర్తించుసజ్జనునకు॥ 260

తే॥ విఘ్నరాజప్రసాదైక విభవమునను
దేశికాంఘ్రిసమాశ్రయస్థితివహించు

దానిచేఁగల్గుఁ దా శివజ్ఞానసాధ
నంబయిన యోగగరిమ యానంద మొదవ॥ 261

సీ॥ గౌరీప్రసాదంబుగలుగంగ సాంఖ్యాభి
ధంబగుజ్ఞానంబుతగ విభుండు
సాంఖ్యంబుజనియించు సమయంబునను మోచ
కప్రసాదోన్నతిఁగల్గు, దాన
సంసారమర్దనసరణి గాా, సంసార
మోచకుండనఫాలలోచనుండె
ఇతరదేవతలెల్ల క్షితిఁ బ్రజాళికలట్ల
మోచకులగుదురు, ముఖ్యసరణి
మోచకుండు శివుండు, సమ్మోదమునను
స్మార్తమును శ్రౌతమును బహుజన్మములను
జేసెనేని క్రమంబుగా శివు మహేశు
మోచకునిఁ గాంచు సంతతామోదమునను॥ 262

వ॥ మఱియుఁ బ్రసాదహేతుభూతంబులగు మంత్రంబులలోఁ బ్రణవంబు వరిష్ఠంబగు, దేవతలలోన విష్ణుండు వరిష్ఠుండనియును రుద్రారాధన వరిష్ఠంబనియును ధార్మికులచేతం బలుకంబడు, నోంకారప్రసాదంబుచేతను విష్ణుప్రసాదంబువలనను రుద్రారాధనవాంఛ జనించు, నారుద్రారాధనంబువలన జ్ఞానానందాద్వైతరూపంబగు పరబ్రహ్మంబు నొందు నెంతయు. 263

సీ॥ రుద్రప్రసాదైకరూఢిచే మోక్షైక
సాధనజ్ఞానంబు సంభవించు
విష్ణుప్రసాదైక విభవంబుచేఁగల్గు
దేవయానాభిధ దివ్యపదము
బ్రహ్మప్రసాదంబు బ్రాహ్మణ్యమొనరించు
నంద్రిప్రసాదంబు చారుకీర్తి

అభినవసరస్వతి

సంపాదకులు జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇదియొకమాసపత్రిక, ఇందు ప్రాచీనాంధ్ర ప్రబంధములును, నాటకములును, విమర్శనములును, ఉపయుక్తవిషయములగు వ్యాసములును ప్రకటింపబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలికవ్యాసములవలన గలుగు ఆనందముగాక చందాదారులకు సం॥కు 2-8 అణాల గ్రంథము లభించును. చందా సం॥ 1కి. రు. 1 0 0

ఈకార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు

1 అళ్ళియాచార్యవిజయము ... [illegible]
2 కరిణీశోద్ధారిణి (పూరేళ్ళ వీరభద్రకవి) ... [illegible]-1-0
3 వాసంతికాపరిణయము. } ఇవి రెండును నాటకములు ... 0-4-0
4 కంసవధము ... 0-8-0
5 చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు) ... 0-4-0
6 విరూపాక్షపీఠగురుపరంపర ... 0-2-0
7 నీతిగీతులు (సుమతి శతకమునకు సంస్కృతము) ... 0-2-0
8 విశ్వబ్రాహ్మణశబ్దఖండనము బ్రాహ్మణశబ్దస్థాపనము ... 0-2-0
9 విగ్రహారాధనఖండనఖండనము ... 0-4-0
10 చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి) ... 0-4-0
11 సంక్షేపము 0-8-0
12 వీరభాగవతము (ముదిగొండవీరభద్రకవి) 1-4-0
13 పుళిందావివాహము (పత్రికాధిపతి) 0-4-0
14 గురిగింజవత్సలనీతిశతకము, వ్యాసనిష్కాసనము, పిష్టపేషణము ... 0-4-0
15 శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి) 0-4-0
16 లక్ష్మీవిలాసము (రాయసము వెంకటపతి) 0-4-0
17 నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము) ... 0-8-0
18 పశ్యంపశ్యాం ,, ... 0-2-0
19 పశ్యశబ్దవిచారము ,, ... 0-2-0
20 పురశ్చరణము ,, ... 0-2-0
21 అత్యద్భుతవిమర్శనము, (ఇది వెంకటరామకృష్ణకవుల అవధానముల పైవిమర్శనము) 0-5-0
22 శంతనురాజచరిత్ర 0-14-0
23 రజస్వలావివాహఖండనము 0-10-0

అభినవసరస్వతీ కార్యస్థానము.

జానపాడు-పిడుగురాళ్ళపోష్టు, గుంటూరుజిల్లా.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా తెల్లపురవల్ల రాఘవేంద్రరావు బహద్దూర్,
జాగిర్దారుగారు, నవాబుపేట.

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

1 ఆక్కిరాజు శంకరనారాయణగారు, గుత్తికొండ.
2 ఆకిళ్ళ శేషశాస్త్రిగారు, కుంకలకుంట
3 మంచికంటి వెంకటరామయ్యగారు కంట్రాక్టరు, నరసారావుపేట
4 కొటికలపూడి హనుమంతరావుగారు, మంగళగిరి.
5 సోమయాజుల వెంకటసుబ్బయ్యగారు, దుగ్గిరాల.
6 తిప్పరాజు కామేశ్వరరావుగారు కరణం డిటో
7 ధారా మార్కండేయశాస్త్రిగారు, వంగవోలు.
8 వెల్లంకి సుబ్రహ్మణ్యంగారు, కంట్రాక్టరు డిటో
9 పిడుపాటి వెంకటరంగయ్యగారు, డిటో
10 చివుకుల వెంకటరమణయ్యగారు, డిటో
11 మల్లవరపు సుబ్బారావుగారు ప్లీడరు, డిటో
12 చివుకుల వెంకటశాస్త్రిగారు దీక్షితశాస్త్రులువారు, తిరుతని,
13 చివుకుల సుబ్బరామశాస్త్రిగారు వంగవోలు.